పేదల సంక్షేమమే జగన్ లక్ష్యం

- ఎంపీ భరత్ రామ్
- కొత్త పింఛన్ల పంపిణీ



ధవళేశ్వరంలో కొత్త పింఛన్ల నమూనా చెక్కు పంపిణీ చేస్తున్న ఎంపీ భరత్ రామ్, వైఎస్సార్ సీపీ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్



ఆనం కళాకేంద్రంలో నమూనా చెక్కు అందజేస్తున్న ఎంపీ భరత్ రామ్, చిత్రంలో షర్మిలారెడ్డి, దినేష్ కుమార్

రాజమహేంద్రవరం రూరల్: పేదల సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ చీఫ్ విప్, ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు. శుక్రవారం ధవళేశ్వరం జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో రూరల్ మండలంలో కొత్త పింఛన్లు పంపిణీ కార్యక్రమం ఎంపీడీవో కె.రత్నకుమారి అధ్యక్షతన జరిగింది. ఎంపీ మార్గాని భరత్ రామ్, వైఎస్సార్ సీపీ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ భరత్ రామ్ మాట్లాడుతూ కొత్త ఏడాదిలో అవ్వా తాతలకు సీఎం జగన్ పెన్షన్లు పెంచి గొప్ప కానుక అందజేశారన్నారు. చందన నాగేశ్వర్ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాల పథకాలు పేదల ఆర్థిక ప్రగతికి ఎంతో దోహదపడుతున్నాయన్నారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి గిరిజాల వీర్రాజు(బాబు) మాట్లాడారు. అనంతరం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కటౌట్‌కు క్షీరాభిషేకం చేశారు. హితకారిణి సమాజం డైరెక్టర్ దేవులపల్లి సరితారాణి, రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ మరిడయ్య, జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ షట్టర్‌బాషా, ఈవోపీఆర్అండ్ఆర్డీ ఆరమ్‌స్ట్రాంగ్ పాల్గొన్నారు.

పథకాలకు అర్హతే ప్రామాణికం

రాజమహేంద్రవరం సిటీ: కుల, మత రాజకీయాలకు అతీతంగా, అర్హతే ప్రామాణికంగా పింఛన్లు, ఇతర సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పారదర్శకంగా అందిస్తున్నారని ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు. శుక్రవారం స్థానిక వేంకటేశ్వర ఆనం కళాకేంద్రంలో నిర్వహించిన వైఎస్సార్ పెన్షన్ కానుక వారోత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాజమహేంద్రవరం అర్బన్‌లో నూతనంగా 1,324 మందికి పింఛన్లు మంజూరయ్యాయన్నారు. రుడా చైర్ పర్సన్ షర్మిలా రెడ్డి మాట్లాడుతూ ప్రతి కుటుంబం ఆర్థికంగా బాగుండాలన్నదే సీఎం జగన్ లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు నమూనా చెక్కు అందించారు. వైఎస్సార్ నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి, నగర మహిళా అధ్యక్షురాలు మార్తి లక్ష్మి, సంకిస భవానీ ప్రియ, పిల్లి నిర్మల, పాలిక శ్రీను, కుక్క తాతబ్బాయి యాదవ్ పాల్గొన్నారు.

లక్ష తులసీ దళార్చన

రాజమహేంద్రవరం రూరల్: ధవళేశ్వరంలోని వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఆలయ మాజీ చైర్మన్ సాధనాల చంద్రశేఖర్ (శివ) నేతృత్వంలో శుక్రవారం లక్ష తులసిపూజ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు చేశారు. స్వామిని వైఎస్సార్ సీపీ రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్, పార్టీ నాయకులు దర్శించుకున్నారు.

వైభవంగా కల్యాణ మహోత్సవం

సీటీఆర్ఐ: స్థానిక గోదావరి గట్టున ఉన్న ఉమామార్కండేయేశ్వరస్వామికి పుష్యమి మాసంలోని పౌర్ణమి సందర్భంగా శుక్రవారం కల్యాణ మహోత్సవం నిర్వహించారు. స్వామివారికి విశేష పూజలు, అభిషేకాలు చేశారు. ఆలయ ఈఓ రాగోలు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ



గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ భరత్ రామ్

రాజమహేంద్రవరం సిటీ: పారిశుధ్యంపై అధికారులు మరింత శ్రద్ధ కనబర్చాలని ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు. శుక్రవారం వైఎస్సార్ సీపీ డివిజన్ ఇన్‌చార్జి కాటం ప్రియాంక, ఎస్సీ సెల్ చైర్మన్ కాటం రజనీకాంత్ ఆధ్వర్యంలో 30వ డివిజన్ చర్చిగేట్ వద్ద గుడ్ మార్నింగ్ రాజమహేంద్రవరం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ భరత్ రామ్ క్షేత్రస్థాయిలో పర్యటించి, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలుచోట్ల అపరిశుభ్రత ఉండడంతో తక్షణమే చర్యలు చేపట్టాని ఎంహెచ్‌ఓ వినూత్నకు ఆదేశాలిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి, నగర మహిళా అధ్యక్షురాలు మార్తి లక్ష్మి, మజ్జి అప్పారావు, వెంట్రపాటి సురేష్ పాల్గొన్నారు.

గడపగడపకూ మన ప్రభుత్వం

స్థానిక 47వ డివిజన్ క్వారీ మార్కెట్ సెంటర్‌లో వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి చోడిశెట్టి సత్యవాణి ఆధ్వర్యంలో శుక్రవారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ భరత్ రామ్ క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గుండె సమస్యతో బాధపడుతున్న మల్లేశ్వరరావుకు ఆరోగ్యశ్రీ కార్డు ఇప్పించాలని రోగి కుటుంబ సభ్యులు అభ్యర్థించగా.. తక్షణమే ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం పొందాలని సలహా ఇచ్చారు. దీనితో పాటు ప్రభుత్వాసుపత్రికి సూపరింటెండెంట్‌కు ఫోన్ చేసి విషయం వివరించారు. జిల్లాస్థాయి ఆసుపత్రిలో హార్ట్ స్పెషలిస్ట్ లేరని సమాధానం చెప్పడంతో తక్షణమే కలెక్టర్‌తో మాట్లాడి హార్ట్ స్పెషలిస్ట్ ఏర్పాటుకు చర్యలు చేపడతానని ప్రకటించారు. లక్ష్మీ గణపతి ఆలయానికి విద్యుత్ సదుపాయం లేదని తెలుసుకుని వెంటనే కనెక్షన్ ఇప్పించారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి పాల్గొన్నారు.

అర్హత ఉంటే ఇంటికే పథకాలు



దుళ్లలో ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్

కడియం: సీఎం జగన్ ప్రభుత్వంలో అర్హత ఉంటే ఇంటికే ప్రభుత్వ పథకాలు వచ్చి చేరుతున్నాయని వైఎస్సార్ సీపీ రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ అన్నారు. దుళ్ల సచివాలయం - 1 పరిధిలో శుక్రవారం రెండోరోజు గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అవి అందుతున్న తీరును తెలుసుకున్నారు. ప్రజలు తెలిపిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ దొంతంశెట్టి వీరభద్రయ్య, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఈలి గోపాలం, దుళ్ల సర్పంచ్ కొండపల్లి పట్టియ్య, ఉప సర్పంచ్ తోకల శ్రీనివాసరావు, ఎంపీటీసీ కట్టుంగ నాగరాజు, మాజీ ఉపసర్పంచ్ తాతపూడి బాబీ, మాజీ ఎంపీటీసీలు తోకల వీర వెంకట్రావు, నాగిరెడ్డి శివాజీ, నాయకులు ఊటుకూరి శైలజ, నామాల బాల సరోజని, జిలగం గంగాధరం, కోసూరి లక్ష్మీనారాయణ, కాలెపు చెల్లారావు, బోడపాటి మూర్తి, వెంపాటి గంగారావు చౌదరి పాల్గొన్నారు.

దిగజారుడు విమర్శలు మానుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న అడపా శ్రీహరి

రాజమహేంద్రవరం సిటీ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే జనసేన జిల్లా అధ్యక్షుడు కందుల దుర్గేష్ దిగజారుడు విమర్శలు చేస్తున్నారని వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి ధ్వజమెత్తారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజమహేంద్రవరంలో నిర్వహించిన వైఎస్సార్ పెన్షన్ కానుక బహిరంగ సభ విజయవంతం కావడంతో ప్రతిపక్ష నాయకులకు ఏం చేయాలో తెలియడం లేదన్నారు. కందుల దుర్గేష్ వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు. నగరాభివృద్ధికి ఎంపీ భరత్ రామ్ రూ.125 కోట్లు మంజూరు చేయించారని, మధురపూడి విమానాశ్రయం అభివృద్ధికి, డొమెస్టిక్ టెర్మినల్ బిల్డింగ్ నిర్మాణానికి రూ.347 కోట్లు తీసుకురాగలిగారన్నారు. సమావేశంలో మార్తి లక్ష్మి, మజ్జి అప్పారావు, మానే దొరబాబు, సక్కెళ్ల బాబూరావు, గుత్తుల భాస్కర్ పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన అవసరం

ప్రకాశం నగర్: క్యాన్సర్‌పై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని, దాన్ని ముందుగానే గుర్తించి నివారణకు చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్‌వో కె.వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక గోకవరం బస్టాండ్ సమీపంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద డిప్యూటీ డీఎంహెచ్‌వో బి.లూసి కార్డీలియో పర్యవేక్షణలో వైద్యాధికారులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ వర్కర్లు 'టీల్ గ్లో క్యాంపెయిన్' కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఎంహెచ్‌వో వినూత్న, ఎంపీఎచ్ఈవో శ్రీనివాసరాజు, నల్లూరి సత్యకుమార్ పాల్గొన్నారు.


విద్యార్థులకు సదస్సు

అల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): మాదక ద్రవ్యాల దూరంగా ఉండడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ఆశయం డ్రగ్‌ఫ్రీ ఆంధ్రప్రదేశ్ సాకారానికి విద్యార్థులు కృషి చేయాలని జిల్లా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో జాయింట్ డైరెక్టర్ పిట్టా సోమశేఖర్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ఆర్ట్స్ కళాశాలలో విద్యార్థులకు ఎస్ఈబీ నార్త్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పీవీ రమణ నేతృత్వంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సూపరింటెండెంట్ రాంబాబు, కళాశాల ప్రిన్సిపల్, రీజినల్ జాయింట్ డైరెక్టర్ చప్పిని కృష్ణ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి


రాజమహేంద్రవరం రూరల్: విశ్రాంత పోలీసు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని జిల్లా ఇన్‌చార్జి ఎస్పీ సుధీర్ కుమార్ రెడ్డి అన్నారు. రాజమహేంద్రవరంలో ఏఆర్ గ్రౌండ్స్‌లో రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ భవనాన్ని శుక్రవారం రాత్రి ఆయన ప్రారంభించారు. అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు, డీఎస్పీ పి.చంద్రశేఖర్, పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బీవీ రమణ, విశ్రాంత సీఐ సాల్మన్ రాజు పాల్గొన్నారు.

సాక్షి సినిమా



శ్యామల :	అవతార్-2
సూర్యమినీ :	అవతార్-2
సూర్యప్యాలెస్ :	ఒక్కడు
స్వామి :	ధమాకా
శివజ్యోతి :	కింగ్ డమ్ ఆఫ్ డైనోసార్స్
అనుశ్రీ :	ధమాకా
రాజా :	ధమాకా
అశోక:	ఎ జర్నీ టుకాశీ
కుమారి :	టాప్‌గేర్
ఊర్వశి :	లాఠీ
రంభ :	ఒక్కడు
మేనక :	ప్రత్యర్థి
గీతాఅప్సర :	18 పేజెస్
నామవరం	
వీఎస్ మహల్ :	ధమాకా
ధవళేశ్వరం	
మురళీకృష్ణ :	ఒక్కడు

ప్రమాదకరంగా మ్యాన్‌హోల్



దెబ్బతిన్న మ్యాన్‌హోల్

రాజమహేంద్రవరం సిటీ: నిత్యం వేల వాహనాలు రాకపోకలు సాగించే రహదారిలో మ్యాన్‌హోల్ ప్రమాదకరంగా తయారైనా అధికారులు పట్టించుకోవడం లేదు. 50వ డివిజన్ లాలాచెరువు నుంచి సీటీఆర్ఐకు వెళ్లే రహదారిలో నిత్యం అనేక ద్విచక్ర వాహనాలతో పాటు లారీలు, ఇతర వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ రోడ్డులో గాంధీపురం -4 మున్సిపల్ గ్రౌండ్ జంక్షన్‌లో మ్యాన్‌హోల్‌కు దెబ్బతింది. దానికి మరమ్మతులు చేయక పోగా, దెబ్బతిన్న చోట చెట్టుకొమ్మను ఉంచారు. అయితే రాత్రి సమయంలో కొమ్మ సరిగ్గా కనిపించక ద్విచక్ర వాహన చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు.

క్లుప్తంగా

చిన్న వెంకన్నబాబుకు డాక్టరేట్



సీటీఆర్ఐ: గాడాలలోని మహాలక్ష్మి సమేత చిన వేంకటేశ్వరస్వామివారి పీఠం పీఠాధిపతి చిన్న వెంకన్నబాబుకు ఇంటర్నేషనల్ ఆస్ట్రాలజీ ఫెడరేషన్ గౌరవ డాక్టరేట్ ప్రకటించింది. ఈ విషయాన్ని ఆయన శుక్రవారం స్థానిక దేవీచౌక్‌లోని ట్రస్టు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. శనివారం ఉదయం బెంగళూరులోని పాయ్ వైస్రాయ్‌లో అనేక మంది ప్రముఖుల సమక్షంలో జరిగే కార్యక్రమంలో పురస్కారం ప్రదానం చేస్తారన్నారు. మనగుడి - మనసేవ భారతీయ ఆధ్యాత్మిక సేవాసమితి జాతీయ వైస్ చైర్మన్ చావ్వాకుల శ్రీనివాసరావు మాట్లాడుతూ జ్యోతిష్యవేత్తగా, సామాజికవేత్తగా ఆయన సేవలను గుర్తించి ఈ పురస్కారం అందిస్తున్నారన్నారు. సమావేశంలో కార్యదర్శి మద్ది శ్రీనివాస రెడ్డి, ఉభయ రాష్ట్రాల చైర్మన్ మాతల రమేష్, వైస్ చైర్మన్ టి.వెంకటఅప్పారావు, ఏపీ రాష్ట్ర చైర్మన్ అంబటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నేడు నూతన పింఛన్ల పంపిణీ

కడియం: మండల పరిధిలో కొత్తగా పింఛన్లు మంజూరైన 456 మందికి శనివారం ఉదయం 10.30 గంటలకు పంపిణీ చేస్తారని ఎంపీడీవో కె.రత్నకుమారి తెలిపారు. కడియంలోని వినాయకుడి గుడి వద్ద ప్రజాప్రతినిధులు, నాయకుల చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు.

యువశక్తి భేరికి తరలిరండి

సీటీఆర్ఐ: శ్రీకాకుళంలోని రణస్థలంలో ఈనెల 12వ తేదీన జరిగే జనసేన యువశక్తి భారీ బహిరంగ సభకు యువత తరలిరావాలని జనసేన జిల్లా అధ్యక్షుడు కందుల దుర్గేష్ అన్నారు. శుక్రవారం స్థానిక వి.కన్వెన్షన్ హాల్లో జనసేన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ మన యువత, మన భవిత పేరిట నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అనంతరం యువశక్తి పోస్టర్‌ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు పాల్గొన్నారు.

సిటీ ఎమ్మెల్యే భవాని పర్యటన

సీటీఆర్ఐ: స్థానిక 46వ డివిజన్‌లో శుక్రవారం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాని రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆదిరెడ్డి వాసు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

లేపాక్షిలో సంక్రాంతి డిస్కౌంట్ సేల్

సీటీఆర్ఐ: సంక్రాంతి పండగను పురస్కరించుకుని లేపాక్షి హస్తకళల ఆధ్వర్యంలో ఆదివారం నుంచి ఈనెల 13 వరకు డిస్కౌంట్ ఎగ్జిబిషన్ సేల్ ప్రారంభిస్తున్నామని లేపాక్షి హస్తకళల ఎంపోరియం రాజమహేంద్రవరం శాఖ మేనేజర్ కార్తిక్ కుమార్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. తయారీదారులే నేరుగా విక్రయాలు చేస్తారన్నారు. 20 శాతం నుంచి 30 శాతం వరకు డిస్కౌంట్ ఉంటుందన్నారు. స్టోన్ జ్యూయలరీ, ముత్యాలు, బంజారా బ్యాగులు, కలంకారి కాటన్, సిల్క్ చేనేత చీరలు, టెర్రకోట, లెదర్ పప్పెట్, ల్యాండ్ షేడ్స్ లాంటి వివిధ రకాలు లభిస్తాయన్నారు.

వామపక్షాల నిరసన

ప్రకాశం నగర్: జీవో ఒకటిని రద్దు చేయాలంటూ వామపక్షాల ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. అనంతరం జీవో ప్రతులను దహనం చేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్, సహాయ కార్యదర్శి కె.రాంబాబు, సీపీఐ (ఎంఎల్) నగర కార్యదర్శి కె.జోజి, న్యూడెమోక్రసీ నగర కార్యదర్శి ఎస్.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో శ్యామల సెంటర్ నుంచి కోటిపల్లి బస్టాండ్ వరకు, అక్కడి నుంచి శ్యామల సెంటర్ వరకు ప్రదర్శన జరిపారు.

పనులను పర్యవేక్షించాలి

రాజమహేంద్రవరం రూరల్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో జలజీవన్ మిషన్‌లో నిర్మిస్తున్న వాటర్ ట్యాంకులు, గ్రామాల్లో తాగునీటి పైపులైను పనులపై పూర్తిస్థాయి పర్యవేక్షణ చేపట్టాలని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాసబాబుకు బీజేపీ మండల అధ్యక్షుడు యానాపు ఏసు, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రొంగల గోపీ శ్రీనివాస్ వినతిపత్రం అందించారు. కాతేరు, తొర్రేడు, బొమ్మూరు, ధవళేశ్వరం ప్రాంతాల్లో జలజీవన్ మిషన్ పనులు పరిశీలించామన్నారు.

విశ్రాంత న్యాయమూర్తి సంజీవరావు కన్నుమూత



సంజీవరావు

అల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): విశ్రాంత జిల్లా న్యాయమూర్తి, రాజమహేంద్రవరం నగరపాలకసంస్థ కోఆప్షన్ సభ్యుడు అవధానుల సంజీవరావు(90) గుండెపోటుతో శుక్రవారం ఉదయం ఓ ప్రైవేటు ఆసుపత్రిలో కన్నుమూశారు. ఆయనకు ఒక కుమారుడు, ఐదుగురు కుమార్తెలు ఉన్నారు. సంజీవరావు 1961లో పార్వతీపురంలో మున్సిపల్ కౌన్సిల్ మెంబర్‌గా, 1975 నుంచి మున్సిఫ్ మేజిస్ట్రేట్ నుంచి జిల్లా సెషన్స్ న్యాయమూర్తిగా పనిచేసి 1992లో కాకినాడలో ఉద్యోగ విరమణ చేశారు. అనంతరం రాజమహేంద్రవరం లలితానగర్‌లో కుమారుడి వద్ద స్థిరపడ్డారు. సంజీవరావు పార్థివదేహాన్ని నగర ప్రముఖులు సందర్శించి నివాళులర్పించారు. ఆయన అంతిమయాత్ర శనివారం లలితానగర్‌లో నివాసం నుంచి జరుగుతుందని కుమారుడు ఏవీ సన్యాసిరాజు తెలిపారు.